నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ సేవ్య నాయక్ తండాకు చెందిన జాటవత్ లక్ష్మణ్(42) అనారోగ్యంతో మరణించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలను బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, జటవత్ కున్యా నాయక్, తావుర్య నాయక్



అభిమన్యు యువసేన సభ్యులు తాండవాసులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముస్తాబు

- వస్తువులను తరలిస్తున్న మాజీలు
- ప్రజల సౌకర్యార్థం కార్యాలయాల నిర్మాణం
- అయినా గత ఎమ్మెల్యేలు ఇంటి వద్ద నుండే పాలన
- ప్రతిపక్షాల వారు ఇబ్బందులు పడిన వైనం
- కొలువు తీరనున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు జిగేల్

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు అధికారిక ఆవాసాలుగా ఉండాలి. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ క్యాంపు కార్యాలయాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి. ముఖ్యంగా క్యాంపు కార్యాలయాలలో ఎమ్మెల్యేలతో పాటు పిఆర్‌ఓలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేలా ఉండాలి. ప్రధానంగా నేడు క్యాంపు కార్యాలయాలు అధికార పార్టీ నిలయాలుగా మారుతున్నాయి. ఇటువంటి అనారోగ్య విధానాల పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక నివాసంలో రాజకీయ జెండాలు ప్రచార వాహనాలు ఉండడం ఏమిటని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలుగా కొత్తగా ఎన్నుకోబడిన నాయకులు క్యాంపు కార్యాలయాలను ముస్తాబు చేస్తున్నారు. గతంలో గులాబీ కలర్ వేసి అధికార బీఆర్ఎస్ కార్యాలయంగా ఉంచేవారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ నాయకులు తమ క్యాంపు కార్యాలయాలను సున్నాలు వేసి రంగురంగుల లైట్లతో ముస్తాబు చేస్తున్నారు. ఒకవైపు కొత్తగా పాలకవర్గం కొలువు తీరడానికి ప్రయత్నిస్తుంటే మరోవైపు క్యాంపు కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్‌ను అధికారులకు చెప్పకుండానే తరలిస్తున్నారు. కుర్చీలు బెంచీలు ఇతర విలువైన వస్తువులను సైతం తమ సొంత మకానికి మారుస్తున్నారు. క్యాంపు కార్యాలయం



బయట వేసిన షెడ్ ను సైతం తరలించడం పట్ల అధికారుల సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల, కొల్లాపూర్ తప్ప మిగతా అన్ని నియోజకవర్గాలలో క్యాంపు కార్యాలయాలున్నాయి. అలంపూర్, గద్వాలలో టీఆర్ఎస్ నాయకులు గెలుపొందారు. మిగతా 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. గెలిచినవారు తమ క్యాంపు కార్యాలయాన్ని తమకు ఇష్టం వచ్చిన రీతిలో రంగులు వేసుకుంటున్నారు.

క్యాంపు కార్యాలయం నుండే విధుల నిర్వహణ

లక్షల రూపాయలు ఖర్చుపెట్టి క్యాంపు కార్యాలయాలు నిర్మించారు. వీటి నిర్వహణ మతం అస్తవ్యస్తంగా ఉంది. అధికార పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయి. ప్రచార వాహనాలు జెండాలు ఇక్కడే పెట్టడం మనం చూస్తున్నాం. చివరికి రాజకీయ సమీక్షలు సైతం ఇక్కడి నుండి నిర్వహిస్తున్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఎవరైనా అధికార పార్టీ క్యాంపు కార్యాలయానికి వస్తే అతని పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అందుకే ఇప్పటినుండి క్యాంపు కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు ఉంచాలి తప్ప ప్రయివేటు కార్యాలయాలుగా మార్చరాదని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. నాగర్ కర్నూల్ వనపర్తి మక్తల్ మహబూబ్నగర్ క్యాంపు కార్యాలయాలు పరిపాలన నిర్వహణకు అన్ని రకాలుగా ముస్తాబుయ్యాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్ క్యాంపు కార్యాలయం గతంలో మాదిరిగా కాకుండా క్యాంపు కార్యాలయంలోనే నిర్వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యేల కార్యాలయాలు జిగేల్ మంటుంటున్నాయి. రంగులు కలర్ బలుపులతో కళకళలాడుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేసింది. ఎక్కువమంది ఎమ్మెల్యేలు అక్కడి నుండే పరిపాలన నిర్వహించారు. మహబూబ్‌నగర్ లాంటి దగ్గర క్యాంపు కార్యాలయాలకు దూరమై సొంత ఇంటి నుంచి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు చూశారు. ఇంకా కొల్లాపూర్ ,గద్వాల వంటి ప్రాంతాల్లో క్యాంపు కార్యాలయాలు లేక లబ్ధిదారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో ఏర్పాటుచేసిన కుర్చీలు, టేబుల్స్ వంటివి మాజీ ఎమ్మెల్యేలు తమ సొంత గూటికి తరలిస్తున్నారని పలువురు సమాచారం. క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసి అక్కడి నుంచి పారదర్శకంగా ప్రజా పాలన సాగించాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



యాదవ సోదరులకు న్యాయం చేస్తా

- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

గత ప్రభుత్వ హయాంలో గొర్రెల కోసం డిడి లను కట్టిన ప్రతి యాదవ సోదరుడికి న్యాయం చేస్తా నని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ..నాణ్యమైన గొర్రెలను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నెలలు గడిచినా గత ప్రభుత్వం మీ గోస ను పెడచెవిన పెట్టిందన్నారు. ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం కాబట్టి, మీ సమస్యలను పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకొని మేలు రకమైన గొర్రెల ను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య యాదవ్, నర్సింహులు యాదవ్, వెంకటేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్, జి.గోవింద్ యాదవ్, కోట్ల నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

మీకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహబూబ్ నగర్

పెన్షనర్స్ కు అండగా ఉంటా అని, మీకు సంబంధించిన ఏ సమస్య అయినా నిరభ్యంతరంగా నాకు చెప్పవచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పెన్షనర్స్ కి తెలిపారు. ఆదివారం టీఎన్జీవో భవన్లో జరిగిన ప్రపంచ పెన్షనర్స్ దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వర్గానికి సంక్షేమం ఫలాలు అందించాలనే సంకల్పం తో ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఈ వయస్సు లో మీరందరూ సంతోషంగా ఉండాల్సిన సమయం ఉందన్నారు. అంతేకాని, సమస్యలతో సతమతం కావడానికి కాదు అని ఆయన చెప్పారు. కాబట్టి మీకు ఉన్న ఏ సమస్య అయినా నా పరిధిలో పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డిని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అధ్యక్షుడు సాయిలు గౌడ్, కార్యదర్శి కె.బాలకిషన్, టి రాజేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బి ప్రభాకర్, పి.విష్ణువర్ధన్ పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కరాటే పోటీలలో కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం వేదికగా జడ్చర్ల లో ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బండారి శాంత కుమార్ కప్ సౌత్ ఇండియా కరాటే పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్ స్కూల్లో శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే పోటీలలో కటాస్ విభాగంలో మల్లేష్, మహమ్మద్ అవేజ్, మరియా బేగం , మహమ్మద్ సాబీర్ పాషా నాలుగు నాలుగు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు నిహాన్ చోటు ఖాన్ గ్రాండ్ మాస్టర్ రవీందర్ కుమార్ మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. సౌత్ ఇండియా కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించి కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ కి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఫౌండర్ జాంగిర్ భాషా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులకు నిరసనగా ఐక్య ఉద్యమాలు: కేవీపీఎస్



నవతెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు సమస్యల కోసం అన్ని దళిత సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమం నిర్వహిస్తాము కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య తెలిపారు. ఆదివారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం డి వెంకట్ రాములు అధ్యక్షతన కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ జిల్లాలో దళితుల ఎదుర్కొన్న సమస్యల పైన చర్చించడం జరిగింది. దళితులపై జరుగుతున్న దాడులు, భూ సమస్యల పైన దళిత సంఘాలను కలుపుకొని ఐక్య కార్యచరణ ఉద్యమాలు చేయాలని నిర్ణయించామన్నారు. అదేవిధంగా జనవరి 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం- దళితులు అనే అంశంపై జిల్లా సెమినార్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సెమినార్‌కు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ హజరౌతున్నట్టు వారన్నారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రతి దళిత కుటుంబానికి ఉచిత విద్యుత్ 200 యూనిట్లు వెంటనే అమలు చేయాలన్నారు. విద్యుత్ అధికారుల వేధింపులు అరికట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టంకర రాములు,లక్ష్మీదేవి, జిల్లా నాయకులు పాతూరు వేణు, మొగులయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక మేనిఫెస్టో అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన కార్మిక మేనిఫెస్టోను అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సమావేశం దీప్లానాయక్ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి హాజరై ప్రసంగిస్తూ నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ఇచ్చిన హామీలు అమలు పరచాలన్నారు. కార్మికుల మేనిఫెస్టోను అమలు చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా స్కీం వర్కర్లైన అంగన్వాడీ, ఆశ ,మధ్యాహ్నం భోజనం, వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరుల జీతాలు పెంచాలన్నారు. అదేవిధంగా మున్సిపల్, గ్రామపంచాయతీ హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌పోర్టు తదితర కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆమె కోరారు. కార్మికుల సమస్యల పరిష్కరించ నీ యెడలా కార్మికుల ఆశలను నిరాశపర్చినట్లు అవుతుందన్నారు. కార్మికుల ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన ఉండాలని బీఆర్ఎస్ పాలనల్లో విసిగించారన్నారు. అందుకోసమే కార్మికులు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని గుర్తుచేశారు. ఇప్పటికైనా వారి ఆశలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అనంతరం సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం సంతోషకరమన్నారు. జిల్లా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీ, మున్సిపల్, హమాలీ బిల్డింగు బీడీ తదితర కార్మికుల సమస్యలు పెండింగ్ జీతాలు పర్మనెంట్ తదితర వాటికోసం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికుల సమస్యల పట్ల 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్స్ క్రింద పనిచేస్తున్న కార్మికుల వేతనాలు సవరించి నూతన జీవోలు విడుదల చేయాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతంలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ అధ్యక్షులు దీప్లానాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య ,వశ్య బేగం, వర్ధగాలన్న, గోనెల రాములు, చంద్రకాంత్, రాజ్ కుమార్, కురుమూర్తి, ఫకీరయ్య, వెంకటేష్ గౌడ్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికై కృషి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ-రాజాపూర్

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. రాజాపూర్ మండల అధ్యక్షునిగా తనకు బాధ్యతలు అప్పజెప్పడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు మల్లురవిలను తన కుటుంబ సభ్యులతో కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నట్లు కత్తెర కృష్ణయ్య యాదవ్ తెలిపారు. మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకై తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా కత్తెర కృష్ణయ్య యాదవ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, మల్లు రవిలను కలిసిన వారిలో బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన ముష్టి వెంకటమ్మ(85) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం ముష్టి వెంకటమ్మ(85)అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు..ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, చెన్నయ్య, యాదగిరి, సుధాకర్ మరియు అభిమన్యు యువసేన సభ్యులు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గల దుందుభి వాగు పై ఉన్న అయ్యప్ప దేవాలయంలో సోమవారం సాయంత్రం అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించనున్నట్టు గురుస్వామి సాయి రెడ్డి స్వామి తెలిపారు. ఈ మహా పడిపూజ ప్రతి సంవత్సరం డిసెంబర్ 18వ తేదీన జరుపుకుంటూ వస్తున్నామని ఆయన గుర్తుచేశారు. స్వాములు ఈ మహా పడిపూజకు హాజరు కావలసిందిగా కోరారు. ఆయన వెంట గురుస్వామి శీను స్వామి. మరి పడగా రమేష్ రెడ్డి పలువురు స్వాములు ఉన్నారు. ఆదివారం స్వాములకు మహా పడిపూజ వివరిస్తూ రమేష్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రబీ పంటకు రైతన్న సన్నద్ధం

- కర్రీ పు పంట వడ్లే అమ్మడబోలేదు..
- అదును కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు.
- ముందుగా వరి ధాన్యం విత్తుకోవాలి
- రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

రైతులు బోరుబావుల కింద సాగుచేసిన వరి ధాన్యం ఇంకా పూర్తిగా అమ్మకాలు జరగలేదు. రబీ పంట అదును వస్తుందని రైతన్నలు బోరుబావుల కింద సేద్యానికి సిద్ధమవుతున్నారు. ఆలస్యంగా వరి నాటుతే మార్చి, ఏప్రిల్ లో వడగండ్ల వాన వస్తుందని రైతులు ముందుగానే బోరుబావుల కింద వరి నాటేందుకు సిద్ధమవుతున్నారు.

నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో 4 వేలకు పైగా వ్యవసాయ బోర్లు ఉన్నాయని ఉమ్మడి మండలంలో ఐదు నోటిఫైడ్ చెరువులు 96 చిన్న తరహా కుంటలు ఉన్నాయి. రాజాపూర్ .బాలానగర్ వాగులలో నీరు పుష్కలంగా ఉందది. రైతులు వరి ధాన్యం మొక్కజొన్నలు ఆరతడి పంటలు కూడా పండించుకోవచ్చని సూచించారు. రైతన్నలు చెరువులో నీరు పుష్కలంగా ఉండటంతో బోరుబావులలో నీటిమట్టం పెరగటంతో రైతులు వరి నాటేందుకు సిద్ధమవుతున్నారు ప్రభుత్వం రైతు భరోసా పథకం రాకపోయినా సరే అదును తప్పితే అదును రాదని రైతులు వడ్లు అమ్మకున్న సరే అప్పు తెచ్చిన అదునులో వరి నాటుకుంటే అధిక దిగుబడి వస్తుందని రైతన్నలు అంటున్నారు. రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సిందిగా దుకాణం యజమానులను సూచించారు. రైతులు ఎంత ముందుగా విత్తనాలు సాగు చేస్తే అంత తొందరగా ధాన్యం చేతికి వస్తుందని ఆలస్యంగా నాటుకుంటే దుంప తెగులు పోతుందని మార్చి, ఏప్రిల్ లో వడగండ్ల వాన వస్తుందని అందుకే ముందుగా వరి ధాన్యం విత్తుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఆర్.ఎన్.ఆర్ వెయ్యి



పది వడ్లు, మన గ్రోమోర్ పలు దుకాణాలలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుకునే ముందు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు.

రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

రైతులు ముందుగా విత్తనాలు సాగు చేస్తే అంత తొందరగా ధాన్యం చేతికి వస్తుంది. ఆలస్యంగా నాటుకుంటే దుంప తెగులు పోతుంది. మార్చి, ఏప్రిల్ లో వడగండ్ల వాన వస్తుంది. అందుకే ముందుగా వరి ధాన్యం విత్తుకోవాలి. అదేవిధంగా రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ 2
వనపర్తి
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

సీఎంను కలిసిన జూపల్లి అరుణ్



వీపనగండ్ల : రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ మర్యాదపూర్వకంగా కలిసి పులబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి జూపల్లిని కలిసిన నాయకులు



వీపనగండ్ల : కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ, పురావస్తు శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంత్రి నివాసంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కొప్పునూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు, ఉమ్మడి మండల జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ,ఎన్నారై, కొత్త కళ్యాణ్ రామ్, చిదంబ రెడ్డి, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య, రక్త దాన శిబిరం విజయవంతం

వనపర్తి : పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డీసీపీ పీ.మధుకర్ స్వామి 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య రక్తదాన శిబిరం విజయవంతం అయిందని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్లోని ప్రముఖ వైద్య బృందలైన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్, కిమ్స్ ,అవిర సంతాన సాఫల్యత కేంద్రం వారు, గోయల్ ఫార్మాసి , గోయల్ ఐ కేర్ సెంటర్, కొమ్మినేని ఈ ఎన్ టీ సెంటర్, ఎస్.వీ.ఎస్. డెంటల్ టీమ్, బీ.టీ.ఆర్.బ్లడ్ బ్యాంకు, బాల్ నగర్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ సభ్యులు టీ. మేఘా రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి జీ.చిన్నా రెడ్డి, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మధుకర్ స్వామి, వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాజశేఖర్, చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, ఎంపీపీ. కీచ్చారెడి, రేడియంట్ పాఠశాల యాజమాన్య సభ్యులు, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్, జీ. కౌసల్య, రాములు, తిరుపతి రెడ్డి, జీ. భాస్కర్, ప్రిన్స్ పాల్ బి. షణ్ముఖి, ముఖ్యఅతిథి ఎమ్మెల్యే మేఘా రెడ్డిచే ప్రారంభించారు. అనంతరం మాజీ మంత్రి జీ.చిన్నారెడి, మధుకర్ స్వామి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 148 మంది రక్తదానం చేశారని తెలిపారు. దాదాపుగా 3200 మందికి మందులు ఉచితం పంపిణీ చేశామని పేర్కొన్నారు.







ఎమ్మెల్యేకు సన్మానం



పెబ్బేరు : నూతనంగా ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘరెడ్డిని శాలువా పూలమాలలతో సత్కరించారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం సేవకుడిలా పనిచేస్తానని ఇప్పటికే ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రకటించారని, పెబ్బేరు పురపాలక కేంద్రంతోపాటు మండలాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంది అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,కౌన్సిలర్ అశ్విని సత్యా నారాయణ,యువ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పారంభం



ఆత్మకూరు : మండలంలోని నియోజకవర్గ కేంద్రం మక్తల్‌లో ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచన మేరకు ఆదివారం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, అమరచింత ,మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి బాలకృష్ణ, ఆత్మకూరు మాజీ అధ్యక్షులు రహమతుల్లా, యువజన సంగం నాయకులు తులసిరాజు, నాయకులు బుచ్చన్న , రఫిక్ ,అబ్దుల్, అమరచింత మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ అభిమానానికి ఆదరణ

ఆత్మకూరు : నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన 100 రూపాయల వెండి నాణ్యం మక్తల్ నియోజకవర్గం ఎన్ బి కే ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్ టీ డి శ్రీనివాసులు చిరునామాకు శనివారం చేరింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాలుగా నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామజిక కార్యక్రమలకు లభించిన ఆదరణ ప్రోత్స హలలో ఇది ప్రత్యేకమైనది అన్ని అన్నారు భారత రాష్ట్రపతి ఈ వెండి నాణ్యని విడుదల చేయడం నందమూరి అభిమానులకు పండగ లాంటి వేడుక అన్ని అన్నారు ఇలాంటి ఆదరణ గుర్తింపు వలన రాబోయే రోజుల్లో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమ నిర్వహిస్తామని అన్నారు ఈ సందర్భంగా ఎన్ టీ ఆర్ వెండి నాణ్యం అందిపుచుకున్న శ్రీనివాస్ ను ఆత్మకూరు వాసులు పలు సినిమా హీరోల అభిమాన సంఘ నాయకులు అభినందించారు.





మంత్రి దృష్టికి మండల సమస్యలు

వీపనగండ్ల : మండలం, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను హైదరాబాదులో మంత్రి జూపల్లి కృష్ణారావుకు విన్నవించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, పర్యాటక, సాంస్కృతిక, పురా వస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించడం జరిగిందని, మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు వల్ల భాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామ్ రెడ్డి , జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామ సర్పంచ్ సరోజ రాఘవేందర్, గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదప్రజల ఆశాజ్యోతి 'డీఎన్ఆర్ '

– కాంగ్రెస్ పార్టీ నాయకులు.





ఊరుకొండ : ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆశాజ్యోతి ద్యాప నిఖిల్ రెడ్డి (డీఎన్ఆర్) అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. అదివారం ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన తెలుగు చంద్రయ్య, కటిక నిరంజన్, కొత్త పల్లి రమేష్, కటిక బాలమ్మ లు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున మొత్తం నాలుగు కుటుంబాలకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డీఎన్ ఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ స్తులకు, మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉం టూ పేద, బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి తో డ్పాటు నిస్తూన్నారని, మండల ప్రజలు, గ్రామస్తులు బాధలో ఉన్నారంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు ద్యాప నిఖిల్ రెడ్డి అని, ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నా గొప్ప వ్యక్తి అని కొనియాడుతున్నారని అన్నారు. ఆయన సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్ఆర్ యువసేనసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ఆదివారం కొడంగల్ నియోజకవర్గ మండలం నుంచి తిరుపతికి పాదయాత్రగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు నరసింహ, మహిపాల్ కొడంగల్ నియోజకవర్గం నుంచి పాదయాత్రగా ప్రారంభించారు. అట్టి పాదయాత్ర ఆదివారం ఆత్మకూరుకు చేరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఇందిరా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి పదవి వస్తే పాదయాత్రగా తిరుపతికి వెళ్తామని తిరుపతి వెంకటేశ్వర స్వామిని మొక్కుకోవడం జరిగిందని, ఆ మొక్కులో భాగంగా పాదయాత్ర బయలుదేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ పాదయాత్ర సజావుగా జరిగి తిరుపతి చేరుకునీ దేవుడి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేష్, రాఘవేంద్ర, గడ్డం శ్రీనివాసులు, చిన్న నరసింహ, శ్రీనివాస్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్ఐసీ సంయుక్త సభలు



మదనాపురం : వనపర్తి జిల్లా కేంద్రంలో ఎల్ఐసీ సంయుక్త సభలను రెండు రోజులుగా ఆ సిబ్బంది ఘనంగా చేపట్టినట్లు ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు కోటకొండ వెంకటేష్ తెలిపారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ తో కలిసి జిల్లా ప్రజా నాట్య మండలి సభ్యులందరూ ప్రత్యేక ప్రదర్శనలను పాలిటెక్నిక్ నుంచి పెద్దమందడికి వెళ్లే రూట్ వరకు డప్పులతో నిర్వహించారు. అనంతరం ఎల్ఐసీ సిబ్బంది వారిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు చెన్నయ్య, మన్యం, సుధాకర్, రాజు, నాగేష్, ఆర్టీసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బైక్ అదుపుతప్పి.. వ్యక్తి మృతి : కేసు నమోదు

ఆత్మకూరు : బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలోని పిన్నించర్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. పిన్నించర్ల గ్రామానికి చెందిన నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పిన్నెం చర్ల గ్రామంలో స్థానిక నివాసం ఉంటున్న శివకుమార్ సొంత గ్రామం భూత్పూరు మండలం జమి, అయితే కొంతకాలం నుంచి పిన్ని చర్ల గ్రామంలో ఉంటూ ఆత్మకూరు పట్టణంలోనీ అనిల్ కుమార్ రెడ్డి దగ్గర వెల్డింగ్ పని చేసేవాడని, ప్రతిరోజు పోయి వచ్చేవాడని అయితే శనివారం ఆత్మకూరు పట్టణంలో పని ముగించుకుని పిన్నించర్ల వస్తున్న

సందర్భంలో ఎదురుగా వస్తున్న ఎద్దుల బండిని తప్పించబోయి పడిపోయిన ఘటనలో ఆయన మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్మకూరు ఎస్సై నరేందర్ ఈ సందర్భంగా ఎర్కొన్నారు.

క్యాంపు కార్యాలయంలో ..
ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



వనపర్తి : వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లా కేంద్రం పానగల్ రోడ్డు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని మేఘ రెడ్డి దంపతులు వేద పురోహితుల తో వేదమంత్రోచ్చారణల మధ్య గోమాతలతో క్యాంపు కార్యాలయంలోకి వెళ్లి వాస్తు పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు బోయ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ్, యాదగిరి, తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీ.. వ్యక్తి మృతి





తిమ్మాజీపేట : వెనకాల నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. తిమ్మాజిపేట మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన చిలుక శ్రీనివాస్ రెడ్డి (40) హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం తన స్వగ్రామం అప్పాజీపల్లికి వచ్చి తల్లిదండ్రులతో మాట్లాడి హైదరాబాద్ వెళ్లేందుకు తిమ్మాజిపేటకు చేరుకున్నాడు. అక్కడ హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు వెళుతుండగా వెనకాల వచ్చిన ట్రాక్టర్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. జడ్చర్ల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయనకి భార్య రాధికతో పాటు ఓ కుమారుడు కుమార్తె ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | డిసెంబర్ 18. 2023 | www.navatelangana.com

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పాలన ఇస్తామని అన్నారు. పట్టణంలోని టీఎస్ యూటిఎఫ్ భవన్లో కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజా సంఘాల నాయకులు, యూటీఎఫ్ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన గెలుపుతో నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. గతంలో నాయకుల మాదిరిగా కాకుండా మాటమీద నిలబడి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, టీఎస్ యూటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీమల్లయ్య,రాష్ట్ర నాయకులువెంకటేశ్వర్లు,చిన్నయ్య, పరుశ రాములు,పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట బస్టాండ్‌కు మహాలక్ష్మి కళ..



నవ తెలంగాణ- అచ్చంపేట

ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి కింద లో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఆర్టీసీ డిపోలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళా సంఘం జననీయంగా పెరుగుతుంది.అందులో భాగంగానే నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజన తండాలు ఏజెన్సీ ప్రాంతాలు చెంచుపెంటలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు బస్సు సౌకర్యం అంతంతమాత్రంగానే ఉంటుం. దీంతో వివిధ పనుల పైన అచ్చంపేటకు వచ్చిన ప్రజలు వాళ్ళ సొంత ఊర్లకు వెళ్లడానికి సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలు రద్దీగా కనిపించారు. ఆదివారం కావడంతో వివిధ గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులు హాస్టల్లో చదువుతున్నవిద్యార్థులు దగ్గరికి వచ్చి వెళ్తున్నారు.

జడ్పీటీసీ గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు



నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి హైదరాబాద్ లో అవుట్ కట్స్ నందు ఆదివారం నూతన గృహ ప్రవేశ వేడుకలలో అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరు



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా పడిపూజ కార్యక్రమాన్ని శ్రీ గోపాల గురు స్వామి చే నిర్వహించారు. ఈ పడిపూజకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై పూజలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కరిస్తూ ఆలయానికి ఎంతో రుణపడి ఉన్నానని ఇక్కడ పూజలు చేసిన వారికి ప్రతిఫలం ఉంటుందన్నారు. గత సంవత్సరంలో మహా పడిపూజ లో పాల్గొన్నానని గుర్తుచేశారు.ఈ సంవత్సరం ఎమ్మెల్యేగా హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు భక్తులకు మహా అన్న ప్రసాద దాత దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి విజయ్ కుమార్ శాస్త్రి, త్రిముఖ సన్నిధానం శివ గురు స్వామి తిరుపతయ్య ,తన్నీరు శేఖర్ ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లిని ఘన సన్మానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటకం,సాంస్కృతిక,పురావాస్తు,శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణా రావును రాష్ట్ర సచివాలయ ఆవరణలో ఆదివారం మర్యాద పూర్వకంగా ఎద్దకొత్తపల్లిఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కలిశారు. ఇప్పుకుంట్ల రాంరెడ్డి లు కలసి శాలువా కప్పి సన్మా నించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావుహార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పుట్టు చీర వేడుక

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఏబిఎస్ విలేకరి సత్యనారాయణ ఆహ్వానం మేరకు పట్టణ కేంద్రంలోని ఎస్.ఎం ఫంక్షన్ హాల్లో వారి కుమార్తె సాయి శరణ్య పుట్టు చీర వేడుకకు మాజీ ఎమ్మెల్యే శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

నేడు ఉచిత స్క్రీనింగ్ క్యాంపు

కందనూలు : బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్-బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ మరియు సమగ్ర శిక్ష డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యం లో ఉచిత గ్రహణ మొర్రి (పెదవి చీలిక మరియు అంగిలి చీలిక) స్క్రీనింగ్ క్యాంపు 18/12/2023 సోమవారం నాగర్ కర్నూల్ భవిత విలీన విద్యా కేంద్రం నందు మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరానికి 6 నెలల వయస్సు నుండి 50 సంవత్సరాల వయసు ఉన్నవారు కూడా హాజరు కావచ్చు అని తెలిపారు. గ్రహణ మొర్రి ఆపరేషన్ జరిగిన వారు, గ్రహణ మొర్రి ఆపరేషన్ చేసుకోని వారు ఈ క్యాంపు నకు హాజరు కావచ్చని తెలిపారు. ఉచితంగా ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు 9491868855ను సంప్రదించగలరు.

ఫుట్ పాత్ పై పైనాపిల్ అమ్మకాలు

- పైనాపిల్ , ఇప్పుడిలా .. !!
- దీని పుట్టుక బ్రెజిల్..
- 20 ఏళ్ల క్రితం వరకు ఇది చాలా ఖరీదైన పండు.!!
- ఏసీ షో రూమ్ దుకాణాల నుంచి
  రోడ్డు పక్కన ప్లాట్ఫారం మీదకు వచ్చేసింది.!!
- పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..



నవతెలంగాణ- కందనూలు

ఒకప్పుడు రాజులకు, కోటీశ్వరులకు పరిమితమైన పైనాపిల్ ఇప్పుడు దుకాణాల నుంచి చివరకు రోడ్డు పక్కన ప్లాట్ఫారం మీదకు చేరిపోయింది. అసలు పైనాపిల్ చరిత్ర తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.1548 సంవత్సరంలో డచ్చి దేశస్తులు దీన్ని మన దేశానికి, శ్రీలంకకి తీసుకువచ్చారు. దీని పుట్టుక బ్రెజిల్ దేశం. ఒకప్పుడు విదేశాల్లో ప్రముఖులు కూడా పార్టీల సందర్భంగా పైనాపిల్ ని అలంకరణగా పార్టీ మధ్యలో ఉంచేందుకు అద్దెకు తెచ్చేవారంటే మీరు నమ్మరు. కానీ అది నిజం. మనదేశంలో కూడా 20 ఏళ్ల క్రితం వరకు ఇది చాలా ఖరీదైన పండు. డబ్బున్న వాళ్ళే తినగలిగే పండు. అయితే ఇప్పుడు ఓడల బండ్లు అయినట్టు పైనాపిల్ సాగు కూడా పెరిగిపోవడంతో పైనాపిల్ పెద్దపెద్ద సూపర్ మార్కెట్లు ,ఏసీ షో రూమ్ దుకాణాల నుంచి రోడ్డు పక్కన ప్లాట్ఫారం మీదకు వచ్చేసిందని పలువురు తెలిపారు.

చౌక ధరలో పైనాపిల్



ప్పుడు పైనాపిల్ కొనాలంటే చాలా ఖరీదైనదిగా భావించే వాళ్ళం. ఇప్పుడు పైనాపిల్ లో మన ఊర్లలో ఫుట్ పాత్ పై చౌక ధరకు అమ్ముతున్నారు. పైనాపిల్ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. ఒక పైనాపిల్ రూ.20 చొప్పున కొని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నాం.

లావణ్య గృహిణి

పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..



పైనాపిల్‌లో విటమిన్ ఏ, సి పుష్కలంగా ఉంటాయి ఇందులో ఫైబర్ పొటాషియం ఫాస్ఫరస్ క్యాల్షియం యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని శుభ్రంగా ఉంచుతు కణాల శీనతకు విస్తరి స్తాయి. ఈ ఆంటీ ఆక్సిడెంట్లు అర్థరైటిస్ కార్డియో వాస్కులర్ థిస్ ఇస్ అనే రకాల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఒక కప్పు పైనాపిల్ రసం మీకు 73శాతం మెగ్నీషియం ఇస్తుంది. ఇది ఎముకలు ఖనిజాలను బలపరుస్తుంది. చిగుళ్ళు దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో పైనాపిల్ చాలా ప్రభావితంగా ఉంటుంది. గోళ్ళ నో ఆరోగ్యంగా అందంగా చేస్తుంది. దీంతో చర్మం ముడతలు లేకుండా అందంగా తయారవుతుంది. ఒక కప్పు పైనాపిల్ లో 82 కేలరీలు శరీరంలో రక్తప్రసారణ వేగంగా నియంత్రిస్తుంది.

డాక్టర్ లక్ష్మారెడ్డి, వైద్య నిపుణులు



వేచి చూస్తాం ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం..

- బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ- కందనూలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల బాధ్యత చేపట్టడం జరిగిందని వంద రోజులలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టం చేసిన సందర్భంలో 100 రోజుల వరకు వేచి చూస్తామని ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమని బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు తీర్పును శిరసా వహిస్తామన్నారు.కొంతమంది కార్యకర్తలు నాయకులు కొంత మెరుగ్గా పనిచేసే ఉంటే నియోజకవర్గంలో బిఆర్ఎస్ విజయం సాధించి ఉండేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందు బాటులో ఉంటామని ప్రజా సమస్యల పై ప్రతిపక్ష పార్టీగా ఉద్యమాల నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, రెండు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ఆరోగ్యశ్రీ పెంపు హామీలను మాత్రమే అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. తప్ప రెండు గ్యారెంటీలో పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ పెంపు పతకం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు ఎంతమందికి చెల్లించారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు సంబంధించిన నాయకుడని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కృష్ణ గోదావరి జలాల హక్కులపై ప్రత్యేక దృష్టి సారించి వాటాను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకుగాను జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. తొలి మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగిందని గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి లేని శక్తిని కూడగట్టి నియోజక వర్గంలో బలోపేతం చేస్తే కాంట్రాక్టు శక్తులకు తనకు టికెట్టు కేటాయించ కుండా ఆ పార్టీ నేతలు అన్యాయం చేయడం వల్లే తాను బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో హైప్ క్రియేట్ చేసి లబ్ది పొందాలని హామీలను అమలు చేస్తేనే ప్రభుత్వం మనుగడ సాధ్యమవు తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి, లక్ష్మయ్య ,బాలా గౌడ్, కుర్మయ్య, కృష్ణారెడ్డి సంతోష్ రావు బీముడు, అహ్మద్ పాషా, సత్యం, వెంకటస్వామి, డిష్ రాజు తదితరలు పాల్గొన్నారు.

'అథ్లెటిక్స్ ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుంది '



నవతెలంగాణ -కల్వకుర్తి

అథ్లెటిక్స్ ద్వారా ఆత్మస్థైర్యం తో పాటు జీవన నైపుణ్యం పెరుగుతుందని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు అన్నారు. పట్టణ సమీపంలోని కళాశాల ఆవరణలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రశాంత్, స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మురళీకృష్ణ తదితరులు హాజరయ్యారు.ఈ క్రీడలలో పాల్గొనడానికి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతోపాటు, క్రీడల పై దృష్టి సారిస్తే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో రాణిస్తారని సూచించారు.

కొల్లాపూర్ అభివృద్ధికి దిక్సూచి మంత్రి జూపల్లి

- కాంగ్రెస్ నాయకులు దూ రెడ్డి బ్రదర్స్



నవతెలంగాణ-కోడేరు

కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి దిక్సూచి మంత్రి జూపల్లి కృష్ణారావు అని కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని కోడేరు మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రిగా పదవి దక్కడం ఎంతో హర్షించదగ్గ విషయ మన్నారు.రానున్న రోజుల్లో కోడేరు మండల కేంద్రం మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రెండు గ్యారెంటీలను అమలుచేసి మిగిలిన గ్యారెంటీలను కూడా తొందర్లోనే అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వారు కొనియాడారు.

స్కీమ్ వర్కర్లు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ శాఖలలో పనిచేస్తున్న స్కీం వర్కర్, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని టిఎస్ యుటిఎఫ్ భవన్‌లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 18000 ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు రివైజ్ పే స్కేలు, పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డు నిధులు గత ప్రభుత్వం ఇతర అవసరాలకు ఖర్చు చేసిందని సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వం పై వివిధ శాఖల లో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసమ్మ బక్కయ్య, జయమ్మ, రఫీక సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు



నవతెలంగాణ- కోడేరు

గత కొన్ని రోజుల క్రితం ఎన్నికల సమయంలో కొల్లాపూర్ నేత జూపల్లి కృష్ణారావు గెలిస్తే సౌండ్ బాక్సులు ఇప్పిస్తానని పాస్టర్ నవనీత ముకు కాంగ్రెస్ యువ నాయకుడు పోడేండ్ల సురేష్ హామీ ఇచ్చాడు. దీంతో ఆదివారం మండల కేంద్రంలోని చర్చి దగ్గరికి వెళ్లి ఇచ్చిన హామీ ప్రకారం పాస్టర్ నవనీతం కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మిద్దె రామకృష్ణయ్య ఆదిరాజు ఆది శరత్, పుట్టరాముడు, పెద్దబాలపీరు, తిరుపతయ్య, మహేష్,బాల్‌రాజు యాదవ్, మాసూమ్, అశోక్,సుబ్బయ్య, వెంకట స్వామి, వీరస్వామి, మల్లేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బిజినేపల్లి :మండలంలోని వట్టెం గ్రామంలో జవహర్ ఉదయ విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంఘనంగా జరిగింది. "నావా"(నవోదయ అలుమిని అసోసియేషన్ వట్టెం), నవోదయ విద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గత 30 బ్యాచిల నుండి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సరస్వతి ప్రతిమకు మాలధారణ చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలుకాగా, చరిత్ర అధ్యాపకులు వడ్ల భాస్కరాచారి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ విద్యాలయ నివేదికను సమర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ జి.జానకిరాములు వందన సమర్పణ చేశారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. గౌరవ అధ్యక్షులు డా.రాజేష్, ఉపాధ్యక్షులు సతీష్, కోశాధికారి డా. జ్యోతి, ప్రవీణ, గోవర్ధన్, రామకృష్ణ , రాధిక, వెంకట్ రెడ్డి ల నేతృత్వంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రెచ్చిపోయిన చైన్ స్నాచర్

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చైన్స్ స్నాచర్ ఆదివారం వీరంగం సృష్టించాడు. బిజినపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అలివేలమ్మ అనే మహిళ మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లాడు. పట్టపగలు అందరు చూస్తుండగానే మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడును తెంపుకొని పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

డా.మల్లు రవికి ఘన సన్మానం



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

ఏఐసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ఆదివారం పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ రాకేష్ గౌడ్ మరియు అయ్యప్ప స్వాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అత్యధిక అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు కష్టపడి పనిచేశారని గుర్తుచేశారు. డా.మల్లు రవి సేవలు మరువరానివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, రాకేష్ గౌడ్ మరియు అయ్యప్ప స్వాములు, రాకేష్ పాల్గొన్నారు.

దళితుల హక్కుల కోసం ప్రతిక్షణం పోరాడుతా

- తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బాలరాజు



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

దళితుల హక్కుల కోసం ప్రతిక్షణం పోరాడుతానని తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు అన్నారు. కొల్లాపూర్ నియోజక పరిధిలోని కే ఎల్ ఐ గెస్ట్ హౌస్ లో ఆదివారం తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చలకూర బాలురాజు, పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన, ఏదుల రామకృష్ణ ను కొల్లాపూర్ దళిత దండు తలుకా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు,ఈ సందర్భంగా ఏదుల రామకృష్ణ మాట్లాడుతూ, దళితుల హక్కుల కోసం ప్రతిక్షణం పోరాడుతానని తెలిపారు. నాకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కోసమే కట్టుబడి ఉండి పనిచేస్తానని చెప్పారు. నాకు ఈ అవకాశం కల్పించిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చలకూర బాలరాజ్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు మల్లెల వెంకట స్వామి పాల్గొన్నారు.

ప్రసాద్ కుమార్‌ను శాసనసభ సభాపతిగా (స్పీకర్) ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



దళిత జాతి ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ ను శాసనసభ సభాపతిగా (స్పీకర్) గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత దళిత సామాజిక వర్గానికి ఏ పదవులలో ఆశించిన స్థాయి సామాజిక న్యాయం జరగలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిగా ఒక ఎంపీటీసీ స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగరని తెలిపారు. దళిత జాతి ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ ను శాసనసభ సభాపతిగా (స్పీకర్) గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు.

కొండెక్కిన కోడిగుడ్ల ధర



ఊట్కూర్ : కోడిగుడ్ల ధరలు కొండెక్కాయి. దీంతో వినియోగదారులు కొని,తినలేని పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా గుడ్ల ధరలు పెరిగాయని వ్యాపారస్తులు , వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోల్సేల్‌లో 100 గుడ్లకు రూ. 600 నుంచి .రూ 610 రూపాయలు పలుకుతుంది. అదే రిటైల్ అయితే ఒక గుడ్డు ఏడు రూపాయలు ధర పలుకుతుంది. దీంతో వినియోగదారులు గుడ్డు తినాలంటే జంకాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా గుడ్డు ధరలు కూడా పెరగటంతో గుడ్డు కొని తినే పరిస్థితి లేకపోయిందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎప్పుడైనా గుడ్ల ధరలు పెరిగితే 100కు రూ.550 రూపాయల నుంచి రూ.570లు ధర పలికేది. ప్రస్తుతం హోల్ సేల్ లో రూ.610 రూపాయలు 100 గుడ్లు వచ్చే పరిస్థితి నెలకొంది.

ప్రత్యేక పూజల్లో.. ఎమ్మెల్యే



ఊట్కూర్ : మక్తల్ ఎమ్మెల్యే ప్రజా క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఆయన సతీమణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ప్రవేశించారు.ఈ సందర్భంగా నియోజవర్గంలోని నాయకులు, అభిమానులు ఎమ్మె ల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి , మల్ రెడ్డి, రవికుమార్ , లింగం, కో క్కు శంకర్, జలాల్ మోహన్ రెడ్డి, అశోక్, అర్జున్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఒకటో తారీఖునే పెన్షన్ ఇవ్వాలి

- ఉద్యోగుల సంఘం కార్యదర్శి చక్రధర్



జోగులాంబ గద్వాల : రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున పెన్షన్ ఇవ్వాలని ఉద్యోగుల సంఘం కార్యదర్శి చక్రధర్ అన్నారు. ఆదివారం పెన్షనర్స్ డే సందర్భంగా గద్వాల పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్డ్ ఉద్యోగుల సభ్యుల సమావేశం నిర్వహించి పెన్షనర్ ఉద్యమ పితామహుడు డీఎస్ నకార చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఐటీ నుంచి రిలాక్సేషన్ కల్పించాలని కోరారు. ఆరోగ్యశ్రీ కార్డులు వర్తింపజే యాలన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్ అందేలా చర్యలు తీసుకో వాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు దాటిన పదిమంది రిటైర్డ్ ఉద్యోగులకు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బీసిరెడ్డి, కార్య వర్గ సభ్యులు వెంకట్రాములు, పండరినాథ్, కృష్ణారెడ్డి, వెంకటరమణ, వసంతరాయుడు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల హర్షం



ధరూర్ : చేనేత కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని మంత్రి సూచించడం పట్ల చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్మన్ సరిత క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగేశ్వర కాంళ్లే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామలింగేశ్వర కాంళ్లే మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ , గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరిత ఎన్నికల ప్రచారంలో భాగంగా చేనేత కార్మిక నాయకులకు ఇచ్చిన హామీ మేరకు.. చేనేత కార్మిక సమస్యలు నడిగడ్డ నేతన్నల సమస్యల పైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేద్దాం, చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకుంటామని అప్పట్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నడిగడ్డ చేనేత కార్మికుల సమస్యలను చేనేత సంఘం నాయకులతో తెలుసుకొని అదేవిధంగా చేనేత కార్మికులకు కొనసాగుతున్న సంక్షేమ పథకాలు త్రిఫ్ట్ ఫండ్ చేనేత మిత్ర నేతన్న బీమా సంక్షేమ పథకాలను కొనసాగించాలని సంబంధిత చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి జెడ్పీ చైర్‌పర్సన్ తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో మంత్రి చేనేత అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలకు బడ్జెట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెల తిరగకముందే చేనేత పరిశ్రమపై దృష్టి సాధించి చేనేత కార్మికులకు అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన బడ్జెటును విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి అధికారులను ఆదేశించిన సందర్భంగా నడిగడ్డ చేనేత కార్మికుల పక్షాన చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగడ్డ చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన 50 ఎకరాల హ్యాండ్లూమ్ పార్క్‌ను అభివృద్ధి చేసే దిశగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తున్న సందర్భంగా ఇందుకు సంపూర్ణంగా సహకరిస్తున్న సరితమ్మకి నడిగడ్డ చేనేత కార్మికుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం నాయకులు మ్యాడం రామకృష్ణ , చిన్ని నాగరాజు , పగడాకుల శంకర్ , పోతు వీరేష్ , మ్యాడం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదినం

- పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ



అయిజ : అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ కాశపోగు జాన్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డియర్ శ్రీకాంత్, తాలూకా అధ్యక్షుడు మునిస్వామి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శిశు కేంద్రంలో పట్టణ యువకుల సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీ రాజు, తిరుమల్, గణేష్, పర్ష తదితరులు పాల్గొన్నారు.

డీపీఎల్ సీజన్ -2 ప్రారంభం

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ధరూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ -2 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెడ్పీటీసీ పద్మ వేంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం యజ మానులు బండ్ల వెంకటేశ్వర రెడ్డి,డీఆర్ హర్ష, అబ్రహం, శ్రీను, పురుషోత్తం రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, దర్మల్లి, ఇబ్రహీం, బీరప్ప, వెంకటేష్, గోవింద్, రాజు, టోర్నమెంట్ నిర్వహకులు పాల్గొన్నారు.



అర్చక ఉద్యోగులు అధైర్య పడొద్దు

- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- అర్చక ఉద్యోగ జేఏసీకి హామీ ఇచ్చిన సీఎం



అలంపూర్ : తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ శాఖలో పనిచేసే అర్చక, ఉద్యోగులు ఎవరూ అధైర్య పడవద్దని, త్వరలో మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అర్చక ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో అర్చక ఉద్యోగ జేఏసీ నాయకులు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, డిడిఎన్ఎస్ ఉపాధ్యక్షుడు నరేందర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్చక ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు అందించడంలో దేవాదాయ శాఖ నెలల తరబడి జాప్య చేస్తుందని, దశాబ్దాల కాలంగా దేవాదాయ శాఖలో ఉద్యో గులకు బదిలీలు నిలిచాయన్నారు. పదోన్నతులు లేకపోవడం, ఆలయాల ఆదాయాన్ని బట్టి అప్ గ్రేడేషన్ చేయక పోవడంతో పలు ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని, 2014 తర్వాత పని చేసిన ఆలయ అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఏయిడ్ ద్వారా వేతనాలు అంద చేయాలని కోరారు. అర్చక ఉద్యోగుల సమస్యలు విన్న సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం జోగులాంబ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం అర్చకులు జోగులాంబ అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. వసంత పంచమి రోజున జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనానికి కుటుంబ సమేతంగా హాజరవుతానని చెప్పినట్లు అర్చకులు ఆనంద్ శర్మ తెలిపారు.

'బాలసదన్'లో ఇంటి వాతావరణం కల్పించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్





నారాయణపేటటౌన్ : బాల సదన్ ను పరిశుభ్రంగా ఉంచి ఇంటి వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నారాయణపేట పట్టణంలోని బాలసదన్, వృద్ధాశ్రమాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. బాలసదనలో వసతి ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వసతి తదితర ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదన్, వృద్ధాశ్రమ నిర్వాహకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ వీధి ఫిర్దౌస్ మసీదు ఆవరణలో ఆదివారం ఫిర్దౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయ వం తమైంది. ఈ వైద్య శిబిరానికి అమెరికాలో ఉంటున్న డాక్టర్ బదర్ మహమ్మద్ జహీర్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులకు, మధుమేహం వ్యాధి గ్రస్తులకు మందులు, ఇంజక్షన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ ఖాసీం భాగంగ్రీ, డాక్టర్ యూసుఫ్ తాజ్, ముహమ్మద్ తాహిర్ , మహ మ్మద్ తాహిర్ సదర్ మసీద్, హఫీజ్ చంద్ పాషా , యూసుఫ్ తాజ్, మహ్మద్ ఫైసల్ బాబా, ఫయాజ్ అహ్మద్, మోసిన్ సాంద్‌కే, మహమ్మద్ తఖీ, మహమ్మద్ జాకీ, ఫిర్దోస్ మసీద్ పాలకమండలి సభ్యులు, ఈ శిబిరంలో హైదరాబాద్, మహబూబ్‌నగర్ , నారాయణపేట ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. జెడ్పీ చైర్‌పర్సన్



మల్దకల్ : మండలంలోని నీలిపల్లి గ్రామంలో అడ్డాకుల యోసన్న, పాల్వాయి గ్రామానికి చెందిన దొడ్ల మద్దమ్మ, గోవింద్ కుమారుడి కే.ఎస్ పంక్షన్ లో జరిగిన వివాహ వేడుకలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరిత హాజరై నూతన వధువరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, మధుసూదన్ బాబు, నీలిపల్లి గ్రామ సర్పంచ్ ప్రకాశ్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య,వెంకటన్న, పాల్వాయిఅయ్యప్ప, డీ.ఆర్. ముని, సుంకన్న, నరిసింహులు పాల్గొన్నారు.



ధరూర్ మండలంలో..

ధరూర్ : ధరూర్ మండలంలోని వానపల్లి గ్రామానికి చెందిన రంగప్ప కుమారుడి వివాహానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధు వరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంబడి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న , జిల్లా నాయకులు రంగస్వామి, కార్తీక్ , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ షెటర్ల కిరాయిలు స్వాహా

- పట్టించుకోని పంచాయతీ శాఖ అధికారులు

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన దుకాణాలు దాదాపు 35 పైగా ఉన్నాయి. స్థలం గ్రామపంచాయతీది కిరాయిలు బకాసురులవని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. మరికల్ గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయాన్ని గండీ కొడుతున్నారని మరికల్ గ్రామంలో పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ దుకాణాలకు గ్రామపంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నెంబర్లు కూడా వేయడం జరిగింది. బయటి వారికి సెటర్ కిరాయిలు ఒక్కొక్క షాపు గాను ఎనిమిది వేల నుంచి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కిరాయిలు గ్రామపంచాయతీకి చెల్లించకుండా ఎవరైతే నిర్మాణం చేసుకున్నారు వారికే వస్తున్నట్లు సమాచారం. స్థలం గ్రామపంచాయతీది కిరాయిలు మధ్య వ్యక్తులు సహా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో, ప్రస్తుతం నారాయణపేట జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇట్టి దుకాణాల



ద్వారా కిరాయిలు వసూలు చేసిన కనీసం గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు వర్తిస్తాయని చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పంచాయతీ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మరికల్‌లో పలు ప్రజాసంఘాల నాయకులు చర్చించుకుంటున్నారు.



ఎమ్మెల్యేకు ఘన సన్మానం

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారంగద్వాల పట్టణం కిరాణ మార్చంట్ అసోసియేషన్ సభ్యులు రెండో సారి శాసనసభ్యులుగా గెలుపొందిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని , మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌ని పూలమాలతో సన్మానించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి చల్లాశ్రీధర్, సభ్యులు ఖలీల్, ఇనుగురువేణు, చల్లాశ్రీకాంత్, సతీష్, ఈ. సతీష్, పీ. రమేష్, కిరాణ వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

నారాయణపేటటౌన్ : డ్రాయింగ్, టైలరింగ్ , ఎంబ్రాయిడరీలో లోయర్ ,హయ్యర్ గ్రేడ్‌లలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని (33) జిల్లాల్లో గుర్తించబడిన 2004, ఫిబ్రవరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడవతరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు లోయర్ గ్రేడ్ పరీక్షకు అర్హులని, లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్ష లేదా లోయర్ గ్రేడ్‌కు సరిసమానమైన టెక్నికల్ పరీక్ష పాస్ చేసిన వారు సంబం ధిత గ్రేడ్లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వెబ్ దరఖాస్తు ఫారమ్‌లను జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో అబిద్ హుస్సేన్ జూనియర్ అసిస్టెంట్ కు సమర్పించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు బోర్డులు జారీ చేసిన ఉత్తీర్ణత సర్టిఫికెట్లు కలిగి ఉన్న అభ్యర్థులు అకడమిక్ లేదా టెక్నికల్ క్వాలిఫికేషన్‌లు ఉన్నవారు తెలంగాణా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల నుంచి ముందస్తు అనుమతిని పొందాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత జిల్లా విద్యా అధికారులకు పరీక్ష రుసుం డ్రాయింగ్ లోయర్‌కు రు.100, హయ్యర్ కు రు.150 చెల్లిం చాలని కోరారు. అపరాధ రుసుం లేకుండా వెబ్ అప్లికేషన్ ఫారమ్‌లను 29 డిసెంబర్ లోపు డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని, మిగతా వివరాల కోసం డీఈఓ కార్యాలయం నారాయణపేటలో సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతి



ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత ఉమ్మడి మండలాల సీపీఐ, ప్రజాపంతా నాయకులు ఆదివారం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి ఉమ్మడి మండలాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు .ఇట్టి కూడా కా ం ్ ్ర క ్ వ ం ం లో ప్రజాపంతా,సిపిఐ నాయకులు సిరాజు, కే రాజన్న ,చింతలన్న, సామెల్ ,హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మెట్టెలు అందజేత

- సర్పంచ్ బస్వాపురం స్వప్న అంజయ్యగౌడ్



నవతెలంగాణ-మొయినాబాద్

గ్రామంలో జరిగే సునుగంటి రాములు లక్ష్మి దంపతుల కుమార్తె వివాహానికి సర్పంచ్ బస్వాపురం స్వప్న అంజయ్యగౌడ్ దంపతులు పుస్తె మెట్టెలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ గ్రామంలోలో జరిగే వివాహాలు కుటుంబ సభ్యుల వివాహాలుగా భావించి తాను అధికారంలోకి వచ్చి నేటి వరకు 23 మంది నూతన దంపతులకు పుస్తె మెట్టెలు అందజేశామనితెలిపారు. కార్యక్రమంలో సునుగాంటి పార్వతమ్మ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

'షాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ-షాబాద్

షాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవై ఎం మండల అధ్యక్షుడు దాదె మహేష్ పేర్కొన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఉన్నప్పుడు షాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు చేశామని తెలిపారు. కానీ గత ప్రభుత్వ నాయకులు ఎవరు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం షాబాద్ మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ జూనియర్, డిగ్రి కళాశాలు, షాబాద్‌లో కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ చేయాలని బీజేవైఎం తరపున డిమాండ్ చేశారు.

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ

- సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు
- సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు



నవతెలంగాణ-కందుకూరు

అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు ఉన్నారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వంలో ఎన్ని ధర్నాలు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరి ష్కారం కాలేదని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వస్తుందని ఈ ప్రభుత్వ హాయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామంటున్నారు. ఇవే కాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులో చెల్లించాలన్నారు. అల్పాహారానికి రేటు పెంచాలన్నారు. వంట గ్యాస్, వంట పాత్రలు, తాగునీటి సౌకర్యం ప్రభుత్వం సమకూర్చాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, ఎగిరిశెట్టి అనసూయ, దేవోజీ పద్మ, భాగ్య మ్మ లక్ష్మీబాయి, అమృత, ప్రభావతి, చంద్రమ్మ దాసోజు భాగ్యమ్మ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-శంషాబాద్

అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం శనివారం గ్రామ సర్పంచ్ జి. పద్మావతి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో నిష్టతో అయ్యప్ప స్వాములు తమ దీక్ష చేపట్టి అది పూర్తయ్యే వరకు క్రమశిక్షణతో మెలగడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజుముదిరాజ్ పాల్గొన్నారు.



పల్లె పోరు జరిగేనా..?

- మంచుకొస్తున్న గడువు
- ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత
- పార్లమెంట్ ఎన్నికల ముందు లేదా తరువాత అనేది తేలని వైనం



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. ఇటీవలే కొత్త ప్రభుత్వం ఏర్పడడం, కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాననం వాటిలో రెండు పథకాలే ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. మిగిలిన గ్యారంటీలను కూడా అమలు చేయాల్సి ఉంది. అవన్నీ పూర్తి చేశాక గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ అభ్యర్థులకు మేలు చేకూరుతుందనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది. మరోవైపు పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యాక నిర్వహిస్తే బాగుంటుందని అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది. అధికారులు మాత్రం ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను కొనసాగిస్తున్నా ప్రభుత్వం మాత్రం అందుకు సిద్ధంగా లేనట్లుగా తెలుస్తోంది. కానీ పంచాయతీరాజ్ అధికారులు ఇప్పటికే ఎన్నికల కసరత్తు ప్రారంభించారు.

ఫిబ్రవరి 1తో కాలపరిమితి పూర్తి..

వికారాబాద్ జిల్లాలో మొత్తం 566 గ్రామపంచాయతీ ఉండగా 565 గ్రామ పంచాయతీలకు 4858 వార్డు మెంబర్లకు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. వికారాబాద్‌లోని నారాయణపూర్ గ్రామ పంచాయతీ ఒక్కదానికే ఎన్నికలు జరగలేవు. ఇతర జిల్లాల నుంచి మరికొన్ని గ్రామపంచాయతీలో వికారాబాద్ జిల్లాలోకి రానున్నాయి. అలాగే కొత్త గ్రామ పంచాయతీల కోసం 19 గ్రామ పంచాయతీలను ప్రతిపాదనలో గత ప్రభుత్వంలో అధికారులు పంపించారు. 2024 ఫిబ్రవరి ఒకటో తేదీతో పంచాయతీ పాలకవర్గాల కాల పరిమితి పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం కనీసం 15 రోజుల ముందుగానే ఎన్నికల తతంగం అంతా పూర్తి కావాలి. అంటే జనవరిలో ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. పైగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఇప్పటినుంచే ఆ ప్రక్రియను ప్రారంభిస్తే తప్ప జనవరి 15వ తేదీ నాటికి ఎన్నికలను పూర్తి చేసే పరిస్థితి ఉండదు. అయితే ప్రభుత్వం ఇంత వేగిరంగా గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనల్లో లేనట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పదేండ్లుగా కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. గ్రామాల్లో పార్టీ శ్రేణులు చెల్లాచదురయ్యాయి. ఈ పరిస్థితుల్లో పథకాల అమలు, పార్లమెంటు ఎన్నికలు పూర్తి చేసుకోవడం ద్వారా గ్రామాల్లోనూ పార్టీ శ్రేణులకు బలం చేకూర్చవచ్చనే ఆలోచనల్లో ఉన్నట్టు సమాచారం.

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు..

స్థానిక సంస్థల్లో బీసీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. 6 శాతం నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్లను పెంచడంతో పాటు బీసీలకు కూడా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలని యోచిస్తుంది..

సన్నద్ధమవుతున్న అధికారులు

ఎన్నికల సంఘం ఆదేశాలతో అధికారులు మాత్రం గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించారు. ప్రభుత్వం ఒకవేళ ముందుగానే ఎన్నికలు నిర్వహించాలంటే అప్పటికప్పుడు అంటే ఇబ్బందులు ఎదురవుతాయనే ఉద్దేశంతో అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎంత మంది సిబ్బంది అవసరం తదితర వివరాలు అన్నింటిని సిద్ధం చేస్తున్నారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాతే..!

లోక్‌సభ ఎంపీల పదవీ కాలం 2024 మేతో పూర్తి కానుంది. వాటికి సంబంధించి ఓటరు నమోదు వంటి ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసే ఆలోచనల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. పార్లమెంట్ ఎన్నికలతరువాత పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే విజయావకాశాలు కూడా కాంగ్రెస్‌కు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని ఆ పార్టీ భావిస్తున్నట్టు సమాచారం.

ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

నవతెలంగాణ- కందనూలు

జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో లో ఈ సంవత్సరం 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగస్తులకు 19 మందికి సన్మాన చేశారు. అందులో 10 మంది ఉద్యోగులు తమ సతీమణులతో సహా ఉన్నారు. అధ్యక్షులు జే.రామచంద్ర రెడ్డి స్వాగతం తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఉపన్యాసకులు విట్ట వేణుగోపాల్ ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెన్షనర్లు అందరూ సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవితం గడపడం వెనక ధరం స్వరూప్ నకార చేసిన కృషి ఉందన్నారు. సాగించిన పోరాటం వలన 17.12.1982 చంద్రచుడ్ అధ్వర్యం లో ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పు పెన్షన్ ఉద్యోగస్తుల హక్కు గా పరిగణించి నందున డిసెంబర్ 17 ను జాతీయ పెన్షనరు ల దినం గా నిర్వహించు కుంటున్నామని తెలిపారు.డిఎస్ నకార స్వయంగా పెన్షన్ బాధితుడు అయినందున మరికొందరితో కలిసి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 క్రింద 5939 -41/1980 రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎస్‌టిఓ రాజుగౌడ్ అందరికీ అభినందనలు తెలిపి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తమ దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. సన్మాన గ్రహీతలు జే. రామచంద్రారెడ్డి,అబ్దుల్ సత్తార్, పి చంద్రయ్య, ఈ డి శకుంతల, ఎస్ నారాయణ రెడ్డి, హెచ్ కురుమయ్య, వి పాండురంగయ్య, కే బలరాంశెట్టి, డి మల్లయ్య, ఎస్ శ్రీనివాసులు, వి కిషన్ రావు, ఎస్ బాలయ్య, సుదర్శన్ రెడ్డి, జి వెంకటరెడ్డి, కే రంగారెడ్డి, రామ్ రెడ్డి, శ్రీరాములు విట్ట వేణుగోపాల్,ఉన్నారు. వొక్కలు అసంగిస్తూ ప్రసంగిస్తూ జీవన ప్రమాణాలు పెరిగి చక్కగా పెద్ద వయసు వరకు జీవించి పెన్షన్ పొందడం గొప్ప అని అందరూ కూడా వంద సంవత్సరాలు చక్కటి ఆరోగ్యంతో జీవించి పెన్షన్ పొందాలని తెలిపారు.అనంతరం సన్మాన గ్రహీతల ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కార్యదర్శియుగంధర్ రెడ్డి, ,పాండు, శ్రీనివాసులు, ప్రభాకర్ పాల్గొన్నారు.



నెక్సాస్ మాల్‌లో క్రిస్మస్ అలంకరణ

- వేడుకల విషయంలో నెక్సస్ మాల్స్ ఎప్పుడూ ముందంజ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

నెక్సాస్ మాల్‌లో క్రిస్మస్ అలంకరణ చేశారు. క్రిస్మస్, సంవత్సరాంతపు సంబరాలకు హైదరాబాద్ మాల్ ముస్తాబైంది. సీజన్ ముగింపు విక్రయం కూడా ప్రత్యక్ష ప్రసారంలో ఉందని యాజమాన్యం తెలిపింది. ఇప్పుడు నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో 70 ప్లస్ బ్రాండ్‌లకు పైగా ఉన్నాయి. క్లెయిమ్ చేయడానికి ఖచ్చితంగా బహుమతులు ఉన్నాయి నెక్సస్ హైదరాబాద్ మాల్ డిసెంబర్ 15 నుండి క్రిస్మస్ డెకర్ మెరుపుతో ప్రకాశిస్తుంది. రాయల్ కిరీటాల గంభీరమైన వైభవం నుండి ప్రేరణ పొందడం. ఖచ్చితమైన వివరాలతో రూపొందించబడింది. అలంకరణలు శక్తివంతమైన ఊదా రంగును కలిగి ఉంటాయి, ప్రతి కోణంలో ఐశ్వర్యం, అధునాతనతను వెదజల్లుతా యి. విజువల్‌గా అద్భుతమైన డెకర్‌కి మించి, నెక్సస్ హైదరాబాద్ మాల్ ఆకట్టుకునే లైనప్ కార్యకలాపాలను నిర్వహించింది. డిసెంబర్ 16 నుండి డిసెంబర్ 24 వరకు మాల్ లైవ్ ఇన్‌స్ట్రుమెంటల్ క్రిస్మస్‌కు ఆతిథ్యం ఇస్తుంది. సంగీత ప్రదర్శనలు, ప్రత్యేక క్రిస్మస్ ఫ్లీ మార్కెట్ ఉంటుంది. క్రాఫ్టింగ్ వర్క్‌షాప్, వీటన్నింటిలో సాంప్రదాయ క్రిస్మస్ కరోల్స్ పాడవచ్చు. కార్యకలాపాల హైలైట్ ఒక అద్భుతమైన జాక్ ఫ్రాస్ట్ చట్టం ఉంటుంది, ఇది ఆకర్షణీయంగా ఉంటుందని భావిస్తున్నారు. 23న సందర్శకులు, అద్భుతం, ఆనందం, అదనపు టచ్ ఇస్తారు. క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న కొద్దీ, దుకాణదారులు శాంటా నుండి బహుమతులు పొందవచ్చు, ఆ తర్వాత డిసెంబర్ 25న శాంటా కవాతు ఉంటుందని నిర్వహకులు తెలిపారు. ప్రత్యేకమైన డిస్కౌంట్‌లు, ప్రత్యేక ప్రమోష న్‌లు, ఫ్రీబీలు మరియు ఒక విద్యుదీకరించే వాతావరణం, నెక్సస్ హైదరాబాద్ మాల్ అనేది అత్యంత సద్వినియోగం చేసుకోవాలనుకునే ఎవరికైనా ఖచ్చితంగా అవసరమని నిర్వాహకులు తెలిపారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- వాహనాల వేగం తగ్గించేందుకు స్టాపర్ల ఏర్పాటు
- తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

వాహనాదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం తాండూర్ పట్టణ కేంద్రంలోని వివిధ రూట్లల్లో వాహనాల వేగాలను తగ్గిం చేందుకు స్టాపర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ పట్టణంలోకి వచ్చేటటువంటి భారీ వాహనాలు అతివేగంగా రాకుండా ఉండేందుకు బస్టాండ్ వద్ద, మల్లప్ప జంక్షన్ వద్ద, రాయల్ కంట వద్ద జిగ్ జాగ్ పద్ధతిలో స్టాపర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీట వలన పట్టణంలోకి వచ్చేటటువంటి భారీ వాహనాలు వాటి వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు రాంగ్ రూ ట్‌లో పోకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో తాండూరు పట్టణ ఎస్ఐ అబ్దుల్ రావుఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్ల బీజేపీ ఎంపీ సీటు

భాస్కర యోగికేనా..?

- పుష్కలంగా అధిష్టానం పెద్దల ఆశీస్సులు
- కలిసిరానున్న ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్
- చేవెళ్లపై మొదటి నుంచి ప్రత్యేక దృష్టి సారిస్తున్న బీజేపీ



నవతెలంగాణ-పరిగి

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా అందరికీ సుపరిచితుడు, రచయిత, వక్త, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పి. భాస్కరయోగి పేరు ప్రము ఖంగా వినిపిస్తుంది. దానికి అనుగుణంగానే చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారనే ప్రచారం జిల్లాలో విస్తృతంగా జరుగుతోంది. ఈ సందర్భంగా ఇప్పటికే పలువురు పార్టీ నాయకులు, అభిమానులు ఆయనతో చర్చిస్తున్నట్టు తెలుస్తుంది. చిన్నప్పటి నుంచి భాస్కర్ యోగి ఆర్ఎస్ఎస్ సంస్థలో ప్రముఖ పాత్రను పోషించారు. ప్రస్తుతం జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతం నుంచి ఆధ్యాత్మిక, సాహిత్య, సామాజిక రంగాల్లో విశేషమైన సేవలను అందిస్తూ ప్రజలకు సుపరిచితులయ్యారు. కరీంనగర్ ఎంపీ, బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పరిగికి ఎప్పుడు వచ్చినా భాస్కరయోగి ఇంటికి వెళ్లడం తప్పనిసరి. దీనితో ప్రస్తుత ఎన్నికల్లో భాస్కర్ యోగి పేరు వినిపిస్తుంది.

చేవెళ్ల పార్లమెంటు పరిధిలో పరిగి, తాండూర్, వికారాబాద్, చేవెళ్ల, మహేశ్వరం, శేర్లింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్నవారు ఈ ప్రాంత అభివృద్ధిపై శ్రద్ధ వహించకపోవడంతో అధిష్టానం సైతం ఈ ఎన్నికల్లో ప్రత్యేక దృష్టిని పెట్టినట్టు తెలుస్తోంది. ఆర్ఎస్ఎస్ సం ఘ్ ఆశీస్సులు కూడా పుష్కలంగా లభిస్తున్నాయని బలం గా వినిపిస్తున్నాయి. దీనికితో డు బీజేపీ అభిమానులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు, స్థానిక నా యకులు ఆయన అభ్యర్థిత్వాన్ని కోరుతున్నట్టు సమాచారం.

స్థానికతకే ప్రాధాన్యం...?

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన బీజేపీ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికులు నిలబడితే నియోజకవర్గాల గొంతునీ బలంగా వినిపించే నాయకత్వం అవసరమన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దీనితో భాస్కర యోగి పేరును పరిశీలనకు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. గతంలో కాంగ్రెస్ నుంచి ప్రాతినిధ్యం వహించిన కొండ విశ్వేశ్వర్‌రెడ్డి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బీజేపీలో చేరారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రచారం చేయలేదు. బీజేపీ అభ్యర్థులు ఘోర పరాజయం పాలవడంతో పార్టీలో అంతర్మథనం ప్రారంభమైంది. ఈ సారి ఎలాగైనా చేవెళ్ల పార్లమెంట్‌లో పాగా వేయాలని బీజేపీ అధినాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తుంది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా పరిగి ప్రాంతానికి చెందిన భాస్కరయోగి పేరు చర్చిస్తున్నట్టు సమాచారం. దీనితో కొందరు స్థానిక నాయకులు ఈసారి ఎంపీ టికెట్ భాస్కర్‌యోగికి వస్తుందని సోషల్ మీడియాలో బహిరంగంగానే పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నారు.



30న మెగా లోక్ అదాలత్..

న్యాయస్థానం పరిధిలోని చిన్నచిన్న తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, బీమా తదితర కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడనుందని పోలీసులు, న్యాయమూర్తులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఇందులో కక్షిదారుల ఆమోదంతో రాజీ కుదిర్చి, ఇరు వర్గాలకు న్యాయం జరిగేలా లోక్ అదాలత్ పరిష్కార మార్గం చూపుతుందని చెప్పారు. బాధితులు, కక్షిదారులు కోర్టుల చూట్టూ తిరిగి విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా, ఆర్థికంగా నష్టపోకుండా సత్వర న్యాయం కోసం సంస్థ ఎంతోగానో ఉపయోగపడనుందని చెప్పడం గమనార్హం.

నవతెలంగాణ-దోమ



- లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం
- రాజీమార్గంతో డబ్బు, సమయం ఆదా
- పై కోర్టుల్లో అప్పీలు లేకుండానే పరిష్కారం

లోక్ అదాలత్ అంటే ఏమిటి..?

చట్టంలో అందరికీ అవగాహన లేని అంశాలు ఎన్నో ఉంటాయి. అందులో ఒకటి లోక్ అదాలత్ (పీపుల్స్‌కోర్టు) కేసుల సంఖ్య పెరిగిపోతుండటంతో వాటికి సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ తీసుకు వచ్చారు. దీని ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు. లోక్ అదాలత్ అనేది లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987 ప్రకారం చట్టబద్ధమైన సంస్థ. ఇది దేశంలో ఉపయోగించే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానంగా రూపొందించబడింది.

ఎలాంటి రుసుమూ లేదు

పెండింగ్‌లో ఉన్న కేసులు లేదా న్యాయ స్థానంలో ప్రీ-లిటిగేషన్ దశలో ఉన్న కేసులను పరిష్కరించే వేదిక లోక్ అదాలత్. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు (నిర్ణయం) సివిల్ కోర్టు కేసుగా పరిగణించబడుతుంది. రాజీకి అవకాశమున్న కేసులను మాత్రమే లోక్ అదాలత్ ద్వారా సత్వరంగా పరిష్కరించుకోవచ్చు. ఆ సంస్థ ఇచ్చే తీర్పు అంతిమం. కేసులు పరిష్కారమైనప్పుడు అవార్డుకు వ్యతిరేఖంగా ఏ న్యాయ స్థానం ముందు అప్పీలు చేయడానికి అవకాశం ఉండదు. లోక్ అదాలత్ తీర్పుతో ఇరు పక్షాల మధ్యమంచి సంబంధాలు ఏర్పడతాయి. ఇలా పరిష్కరించుకుని డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. అదేకోర్టులో కేసు వేస్తే ఏళ్లు పడుతుంది. అప్పటి వరకు కోర్టు చుట్టూ తిరగాల్సిందే. లోక్ అదాలత్ కేసులకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఎలాంటి రుసుమూ చెల్లించొద్దు



లోక్ అదాలత్ ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు. ఈ నెల 30న పరిగి పట్టణం లోని కోర్టులో లోక్ అదాలత్ జరుగుతుంది. ఇందులో మోటారు వెహికల్ యాక్టులు, అబ్కారీ కేసులు, బ్యాంకు రుణాలు, కుటుం బ తగాదాలు, చీటింగ్ కేసులు, యాక్సిడెంట్ తదితర కేసులకు పరిష్కార మార్గం దొరుకుతుంది. పలు కారణాలతో కేసుల్లో ఉన్న వ్యక్తులు, భార్యభర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదాలు, మనోవర్తి, విడాకులు, అత్తింటివారి ఆరళ్లు, పిల్లల మనోవర్తి, అన్ని రకాల సివిల్ కేసులు, భూ వివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ మొదలయిన కేసులలో లోక్‌అదాలత్‌ల ద్వారా ఎలాంటి ఫీజులు, ఖర్చు లేకుండా శాశ్వతమైన, అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారాలను, కక్షిదారులతో రాజీ కుదుర్చు కునేందుకు సదవకాశమని తెలిపారు. సంప్రదించాల్సిన నంబర్లు: ఎస్ఐ రవిగౌడ్ దోమ: 8712670 043, నరేశ్, పరిగి కోర్టు కానిస్టేబుల్: 81068 62426, కాశీం అలీ, వికారాబాద్ కోర్టు కానిస్టేబుల్: 87125 43260.

- దోమ ఎస్ఐ రవిగౌడ్